దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం: కిషన్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

కాచిగూడ: నీతి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ప్రగతిని సాధించి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం బర్కత్‌పుర పార్క్‌లో కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశం అన్ని రగాల్లో సుభిక్షంగా ఉండాలంటే నరేంద్రమోదీ మళ్లీ ప్రధానమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు డాక్టర్ జి.సమత, సి.నందకిషోర్ యాదవ్, ఎ.సూర్యప్రకాష్ సింగ్, చిట్టి శ్రీధర్, సుభాష్ పటేల్, శేషునారాయణ, రాజశేకర్ రెడ్డి, బల్వీర్, క్రిష్ణ కుమార్, హజారిబాబు, శీర్‌సాగర్, అరవింద్, అనంద్, ఎం.నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయం అందేలా చూడాలి


వీడ్కోలు సమావేశంలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పేదలకు సక్రమంగా న్యాయం అందేలా న్యాయ విద్యార్థులు కృషి చేయాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజావివేక్ పిలుపునిచ్చారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాలలో 5వైడీసీ, 3 వైడీసీ విద్యార్థులకు వీడ్కోలు సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సరోజావివేక్ మాట్లాడుతూ తమ న్యాయ కళాశాలకు చెందిన విద్యార్థులు జడ్జీలుగా అనేక మంది నియమితులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సృజన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి


అంజన్‌కుమార్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అమరం వినోద్


మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సత్యనారాయణమూర్తి

ముషీరాబాద్: సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ గ్రేటర్ నేత అమరం వినోద్ తన అనుచరులతో కలిసి పార్టీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అరవింద్ కుమార్ నాయకత్వంలో అంజన్‌కుమార్‌యాదవ్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వినోద్‌కు అంజన్‌కుమార్ యాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరినట్లు వినోద్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్.కల్పనయాదవ్, లోకేష్, పాశం అనిల్‌కుమార్ యాదవ్, అంజద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్: ప్రధాని మోదీ అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల దేశవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమికి అనుకూల పవనాలు వీస్తున్నాయని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ముషీరాబాద్‌కు చెందిన బీజేపీ నేత నైషధం సత్యనారాయణమూర్తి సీనియర్ నేత వేణుగోపాలచారి నాయకత్వంలో శ్రీధర్‌బాబు సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. సత్యనారాయణమూర్తికి శ్రీధర్‌బాబు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు 'గ్యారంటీ'గా విజయం


సమావేశంలో మాట్లాడుతున్న రోహిణ్‌రెడ్డి

అంబర్‌పేట: పార్లమెంటు ఎన్నికల్లో అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీకి భారీ మెజార్టీ వచ్చేలా ఐకమత్యంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి కోరారు. బుధవారం డీడీ కాలనీలోని వీహెచ్ నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తీసుకువెళ్లి మెజార్టీ ఓట్లు సాధించేలా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్‌లు వరలక్ష్మీ, అప్సర్ యూసుఫ్, నాయకులు లక్ష్మణ్‌యాదవ్, దిడ్డి రాంబాబు, లక్‌పతి యాదగిరిగౌడ్, నారాయణస్వామి, సంభుల శ్రీకాంత్‌గౌడ్, శంభుల ఉష శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'దానంకు భారీ మెజార్టీ ఖాయం'

చిక్కడపల్లి: రానున్న సికింద్రాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు గాంధీనగర్ డివిజన్ నుంచి 15 వేల ఓట్ల మెజార్టీ సాధిస్తామని ఆ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ అన్నారు. బుధవారం సాయంత్రం డివిజన్‌లో 16 బూత్ కమిటీ సభ్యుల సమావేశం అభిషేక్ కెన్నడీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన పంచన్యాయ్ కరపత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ గౌరీశంకర్, కో ఆర్డినేటర్ పొన్నాడ సుబ్రహ్మణ్యం, డీవీ వరప్రసాద్, నాయకులు గుర్రం శంకర, జయేందర్‌బాబు, శీలం సత్యనారాయణ, నర్సింగ్ ముదిరాజ్, సుబ్బారావు, సంజీవరెడ్డి, యాదగిరిగౌడ్, విడి కృష్ణ, , గుండు జగదీష్, మారిశెట్టి నర్సింగరావు, సాయికీర్తి(బాబ్జీ), జానకిసుధాకర్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ సర్కారును సాగనంపే వరకు ఉద్యమం

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకట్


మేడే వేడుకల్లో వెంకట్, టి.సాగర్, జంగారెడ్డి, అరిబండి ప్రసాదరావు, బొప్పని పద్మ

చిక్కడపల్లి: కార్మిక, కర్షక చట్టాలను కాలరాస్తున్న మోదీ సర్కారును సాగనంపే వరకు వ్యవసాయ కార్మిక, రైతాంగ ఉద్యమాలను ఉధృతం చేస్తామని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. జవహర్‌నగర్‌లోని తెలంగాణ రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ నిధుల్లో కోత విధించిందని, నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, ఉపాధ్యక్షుడు పి.జంగారెడ్డి, నేతలు అరిబండి ప్రసాదరావు, టి.కిషోర్, రాహుల్, బి.ప్రసాద్, బొప్పని పద్మ, ఆర్.ఆంజనేయలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రిపబ్లికన్ పార్టీ మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న జన్ను సాంబయ్య

సుందరయ్య విజ్ఞానకేంద్రం: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(బొజ్జ తారకం) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ జంగా అపర్ణ, వి.స్వర్ణలత తెలిపారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి తమ పార్టీ నేతలు, కార్యకర్తలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మతోన్మాద బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు పిసరి రజిత, పైడి శ్రీరాములు, పశుల శంకర్, ఎండి హసీనాబేగం, దాసరి రాజు, ఎండి సాహెబ్, కనుకుల శారద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు


బాగ్‌అంబర్‌పేటలో మేడే వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు


వీఎస్‌టీ వర్కర్స్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మిక జెండాలు ఎగరవేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు. హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడాలని ప్రతినబూనారు.

నల్లకుంట: తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎంహెచ్ ఈయూ) ఆధ్వర్యంలో బుధవారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి ఆవరణలో టీఎంహెచ్ ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాలిగామ అశోక్ కార్మిక జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీఎంహెచ్‌ఈయూ ఫీవర్ ఆసుపత్రి శాఖ అధ్యక్షురాలు లావణ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, కోశాధికారి శ్రీకాంత్, నాయకులు పద్మజ, సతీష్, గోపి కృష్ణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్(ఎన్‌సీఏ) ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ఏఎంహెచ్‌వో డాక్టర్ హేమలత, ఎన్‌సీఏ అధ్యక్షుడు మోహన్‌రావు, సలహాదారు రమేష్ నాయుడు, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, నాయకులు వీరయ్య, శ్రీనివాస్ రావు, హర్ష, సత్యనారాయణ, కృష్ణ బాబు, రమణ, భవాని శంకర్, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో...

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వీఎస్‌టీ యూనియన్ కార్యాలయంలో యూనియన్ అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి కార్మికులను సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అయిలి ప్రభాకర్, ఆఫీస్ బేరర్స్ బాబీ, నరేందర్‌గౌడ్, రవియాదవ్, రణధీర్‌రెడ్డి, రాములు, అతిక్, మధు, రాంరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

నిరాశ్రయులను కార్మికులుగా గుర్తించాలి

నిరాశ్రయులను కార్మికులుగా గుర్తించాలని సోషల్ డెమోక్రటిక్ ఫోరం ప్రతినిధి కోలా జనార్ధన్ అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో క్యాంపెన్ ఫర్ సిటిజన్ షెల్టర్, శ్రామిక సంఘటన సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కోలా జనార్దన్ మాట్లాడుతూ నిరాశ్రయులందరూ వలస కార్మికులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు అంబిక, సయ్యద్ ఫిరోజ్, సిస్టర్ లిస్సీ తదితరులు పాల్గొన్నారు.

నారాయణగూడలో...

కాచిగూడ: నారాయణగూడలోని తెలంగాణ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సూదమళ్ల వెంకటస్వామి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు నర్సయ్య, పీట్ల మహేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న వెంకటస్వామి


జెండా ఎగురవేస్తున్న జాలిగామ అశోక్

కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి

అంబర్‌పేట: కార్మికుల అభ్యున్నతికి బీఆర్ఎస్ పార్టీ చేయూతనిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. బుధవారం బాగ్‌అంబర్‌పేటలో నిర్వహించిన మేడే వేడుకలకు స్థానిక కార్పొరేటర్ బి.పద్మవెంకట్‌రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకట్‌రెడ్డి, చంద్రమోహన్, గెల్వయ్య, యాదగిరి, అరుణ్‌కుమార్ రెడ్డి, మిర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌సీఏ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను సన్మానించిన దృశ్యం


సమావేశంలో పాల్గొన్న కోలా జనార్దన్ తదితరులు

గురుకుల పాఠశాలల్లో మెరుగైన వసతులు అవసరం

కాచిగూడ: గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి మరిన్ని మెరుగైన వసతులు కల్పించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ గురుకుల పాఠశాలల్లో 98.71 ఉత్తీర్ణత శాతం రావడం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. బుధవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో ఏర్పాటైన గురుకుల పాఠశాలల్లో అత్యధిక శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పేద విద్యార్థులు చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు కృషి

చిక్కడపల్లి: మహిళాసాధికారతకు ప్రధాని నరేంద్రమోదీ విశేషంగా కృషి చేశారని కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా బుధవారం డివిజన్‌లోని వీవీగిరి నగర్, నేతాజీనగర్, అరుంధతినగర్, సబర్మతినగర్, అన్నానగర్ తదితర ప్రాంతాలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేతలు వినయ్‌కుమార్, విజయలక్ష్మి, మంగమ్మ, అనిత, రాణి, సంధ్యారాణి పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎం.చిమ్నా తెలిపిన వివరాల ప్రకారం... డబిల్‌పురా – మలక్‌పేట రైల్వేస్టేషన్ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి(45) పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. అతడి ఒంటిపై రెడ్ కలర్ ఫుల్‌షర్టు, సిమెంట్ కలర్ ప్యాంట్ ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం

కాచిగూడ: గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం లభ్యమైంది. ఎస్ఐ డి.సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... గుర్తుతెలియని మహిళ(65) కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని పుట్‌పాత్‌ఐ మరణించి ఉంది. ఆమె ఒంటిపైన బ్లూకలర్ చీర, పర్‌ఫుల్ కలర్ జాకెట్ ఉన్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తప్పుడు ప్రచారాన్ని ఓటుతో తిప్పికొట్టాలి

రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్


సాయిచరణ్‌కాలనీలో ప్రచారం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

ముషీరాబాద్: బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని, ప్రజలు బీజేపీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని నాగమయ్యకుంట, సాయిచరణ్‌కాలనీ, దయానంద్‌నగర్, అర్బుత్‌రెడ్డిమార్గ్, ఆజామాబాద్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి బీజేపీ కరపత్రాలు అందజేసి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో ముషీరాబాద్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రాం, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు ఆర్.నరేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.సత్యనారాయణ శర్మ, ఆర్.శేషసాయి, నాయకులు సుబ్రమణ్యంబాబు, కౌండిన్య ప్రసాద్, గోపాల్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మినారాయణ, సాయిలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నాయిని ఆశయసాధన కోసం కృషి


కార్మిక జెండా ఎగురవేస్తున్న రెబ్బ రామారావు, అంజద్ తదితరులు

ముషీరాబాద్: మాజీమంత్రి, దివంగత కార్మికనేత నాయిని నర్సింహారెడ్డి ఆశయసాధన కోసం కృషి చేస్తామని హింద్ మజ్దూర్ సభ(హెచ్ఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు అన్నారు. మేడే సందర్భంగా బుధవారం రాంనగర్ మీసేవా వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. తొలుత మాజీ హోంమంత్రి దివంగత నాయిని నర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జీహెచ్ఎంసీ కార్మికుల జీవితాల్లో మాత్రం వెలుగులు రావడం లేదన్నారు. న్యాయమైన హక్కుల సాధన కోసం కార్మికుల పక్షాన పోరాడుతామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అంజద్, ఉపాధ్యక్షుడు కె.శ్రీనివాస్, నాయకులు నర్సింగ్‌రావు, భిక్షపతి, శ్రావణ్, హరికుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నాగేందర్‌కు మాలమహానాడు మద్దతు

మాల ప్రజాసంఘాల జేఏసీ ఛైర్మన్ చెన్నయ్య


అడిక్‌మెట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న చెన్నయ్య తదితరులు

ముషీరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌కు మాల మహానాడు, మాల ప్రజాసంఘాల జేఏసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, మాల ప్రజాసంఘాల జేఏసీ ఛైర్మన్ జి.చెన్నయ్య తెలిపారు. బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్, లలితానగర్, అంబేద్కర్‌నగర్ తదితర బస్తీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీజేపీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ ఛైర్మన్‌లు గోపోజు రమేష్‌బాబు, బూర్గుల వెంకటేశ్వర్లు, మణ్నె శ్రీధర్‌రావు, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

3న సినీసంగీత విభావరి

చిక్కడపల్లి: శృతిలయ ఆర్ట్స్ అకాడమి ఆర్ఆర్ ఫౌండేషన్‌ల సంయుక్తాధ్వర్యంలో 'నీలి మేఘాలలో.. గాలి కెరటాలలో..'శీర్షికతో ఈ నెల 3న త్యాగరాయగానసభలో సినీసంగీత విభావరి నిర్వహిస్తున్నామని నిర్వాహకులు నవరస గాయని ఆమని తెలిపారు. బుధవారం సాయంత్రం ఆమె వివేక్‌నగర్‌లో మాట్లాడుతూ యువకళావాహిని అధినేత వైకే నాగేశ్వర్‌రావు, మెలోడి కింగ్ కె.వెంకట్రావు సంస్మరణలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎంపిక చేసుకున్న ప్రముఖులకు సేవామిత్ర పురస్కారాలను ప్రదానం చేస్తామన్నారు.

పద్మారావుగౌడ్ గెలుపు ఖాయం: కాలేరు


రత్నానగర్‌లో కాలేరు ప్రచారం

నల్లకుంట: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ధీమా వ్యక్తం చేశారు. పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బుధవారం నల్లకుంట డివిజన్ రత్నానగర్, సత్యానగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి బీఆర్ఎస్‌కు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నీలా శ్రీధర్‌కు పురస్కారం


పురస్కారం అందుకుంటున్న నీలా శ్రీధర్

కాచిగూడ: అంతర్జాతీయ వైశ్య సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వాసవీ ఆర్ట్ థియేటర్స్ అధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్ ×వంశీ ఉగాది కామధేను పురస్కారం అందుకున్నారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సినీహీరో సుమన్, డాక్టర్ మాడ్గుల నాగఫణి శర్మ చేతుల మీదుగా పురస్కారాన్ని గ్రహించారు. పురస్కారం అందుకున్న సందర్భంగా మాతా వాకర్స్ క్లబ్ నల్లకుంట ఆధ్వర్యంలో బుధవారం నందిని హోటల్‌లో నీలా శ్రీధర్‌ను సత్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ వై.మురళీధర్, కార్యదరిశ అల్లాడి శ్రీనివాస్, వెంకట్, మారం సురేష్ గుప్తా, శ్రవణ్ కుమార్, రామలింగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, కేశవరావు, పాండే జీవనాదిత్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు అవకాశమివ్వాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాబోయే ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో మాదిరిగా తెలంగాణలోనూ దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ది డెఫ్ కోకన్వీనర్లు వి.భారతి, కాటబోని వెంకటేశ్వర్‌గౌడ్, సత్యనారాయణ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో గీతాంజలి విద్యార్థుల సత్తా


మోక్షిత


శ్రేయస్

చిక్కడపల్లి: పదో తరగతి ఫలితాల్లో అశోక్‌నగర్‌కు చెందిన గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. తమ విద్యార్థులు వంద శాతం ఫలితాలను సాధించారని ఆ స్కూల్ కార్యదర్శి ఎస్.శాంత తెలిపారు. బుధవారం పాఠశాలలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అందులో 9.7 జీపీఏతో ప్రథమ స్థానంలో వచ్చిందని, శ్రేయస్ 9.5 జీపీఏతో ద్వితీయస్థానంలో నిలిచారని చెప్పారు. మిగిలిన విద్యార్థులలో ఐదుగురికి 9 జీపీఏ కన్నా ఎక్కువ వచ్చాయన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

చిక్కడపల్లి: అంకితభావంతో పనిచేసే ఉద్యోగులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని బీఎస్ఎన్ఎల్ డీజీఎం విజయరాఘవన్ సాయి అన్నారు. ముషీరాబాద్ సర్కిల్ కార్యాలయంలో టెలిఫోన్ టెక్నీషియన్‌గా పదవీ విరమణ చేసిన కె.మల్లేష్ అభినందన సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఏజీఎం బాలకృష్ణ ఏజీఎం(అడ్మిన్) శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, శివనాగేశ్వరి, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జె.నర్సింగ్‌రావు, విశ్రాంత ఉద్యోగులు పల్లెర్ల రమేశ్, ఆడం పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌ను కిషన్‌రెడ్డి అభివృద్ధి చేశారు..

ముషీరాబాద్: సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ అసెంబ్లీ కోకన్వీనర్ శ్యామ్ కోరారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్ సాయిచరణ్ కాలనీలో బీజేపీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని కిషన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు మద్దూరి శివాజీ, శక్తి సింగ్, నరేష్, సాయికృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ అభ్యర్థులకు న్యాయం చేయండి

కాచిగూడ: రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జి (జేసీఐ) పరీక్ష నోటిఫికేషన్‌తో బీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని, దానిని సరిచేయాలని తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జక్కుల వంశీకృష్ణ, సూర్య అన్నారు. జేసీఐ నోటిఫికేషన్‌లో వైవా–వోస్ కనీస కటాఫ్ మార్కుల రిజర్వేషన్ లేకుండా నియామకాలు చేపట్టారని తెలిపారు. నియమావళిని సవరించి సామాజిక న్యాయం కల్పించాలని కోరుతూ బుధవారం లా సెక్రెటరీ ఆర్.తిరుపతిని కలిసి వారు వినతిపత్రం అందజేశారు.

కల్లు దుకాణాలపై దాడి తగదు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నగరంలోని కల్లు దుకాణాలపై అక్రమ దాడులను, అరెస్టులను పోలీసులు వెంటనే ఆపాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీసుల నిర్బంధం కారణంగా గౌడ, కల్లుగీత సొసైటీదారులు ఇబ్బందులకు గురవుతున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టుకు గౌడ సంఘం నేత బబూరి భిక్షపతిగౌడ్ నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వంగాల సదానందంగౌడ్, నక్క కృష్ణగౌడ్, వేణుగోపాల్, బొమ్మగాని శంకర్‌గౌడ్, అబ్బయ్యగౌడ్ తదితరులున్నారు.

చోరీ సొత్తుతో నిద్రిస్తుండగా...

దొంగ అరెస్ట్.. రూ.9.30 లక్షల నగదు స్వాధీనం

చిక్కడపల్లి: చోరీ సొత్తుతో నిద్రిస్తున్న ఓ దొంగను పోలీసులు పట్టుకున్నారు. దోమలగూడ ఇన్‌స్పెక్టర్ డి.శ్రీనివాస్‌రెడి కథనం ప్రకారం... దోమలగూడలోని వీఎస్టీ కాలనీలోని లతాజైన్ ఇంట్లో ఏప్రిల్ 29న రాత్రి రూ.తొమ్మిది లక్షల 30 వేలతోపాటు బంగారు గొలుసు చోరీకి గురయ్యాయి. లతాజైన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం పోలీసులు దోమలగూడ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ గ్రౌండ్ సమీపంలోని ఓ పాతభవం వద్ద చోరీసొత్తుతో నిద్రిస్తున్న దొంగను పట్టుకున్నారు. రూ.9.30 లక్షలతోపాటు బంగారు గొలుసును రికవరీ చేశారు. అతని పేరు తంబి ఆరోక్యరాజ్(48) అని, లతా జైన్ ఇంట్లో చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. సికింద్రాబాద్ న్యూబోయిగూడకు చెందిన అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.